మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం | 22 | జనవరి | 2023 | పేజీలు : 3



# ఆర్టీసి ఉద్యోగికి చేయుత అందించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**సూర్యాపేట జనవరి 21 మనం ప్రతినిధిః** జిల్లా కేంద్రానికి చెందిన లతీఫ్ అనే ఆర్టీసి ఉద్యోగికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మరల ఉద్యోగ అవకాశం కల్పించి చేయుత అందించారు. శనివారం క్యాంపు కార్యాలయానికి తన గోడును మంత్రికి విన్నవించేందుకు వచ్చిన లతీఫ్‌ను చూసి తన వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆర్టీసి డిపోలో శ్రామిక్‌గా విధులు నిర్వహించే లతీఫ్‌ను అనుకోకుండా రోడ్డు ప్రమాదం జరిగి తన కాలును శాశ్వతంగా కోల్పోవడంతో చాలా కాలం పాటు ఉద్యోగం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అతన్ని తిరిగి ఆర్టీసి ఉద్యోగంలోకి తీసుకోలేదు. అనేక సమస్యలు అతన్ని వెంటాడుతున్న తరుణంలో తన కష్టాన్ని మంత్రికి విన్నవించేందుకు క్యాంపు కార్యాలయానికి రావడంతో, మంత్రి జగదీష్‌రెడ్డి చలించి తన ఔధర్యాన్ని చాటారు. వెంటనే రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ గోవర్ధన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. దీంతో పాటు వ్యక్తిగత ఉద్యోగికి చైర్మన్ కలిపించే బాధ్యతను అప్పజెప్పారు. మంత్రి సిఫార్స్‌తో చైర్మన్‌ను త్వరలో కలిసి తిరిగి ఉద్యోగంలో చేరనున్నాడు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డికి లతీఫ్ కృతజ్ఞతలు తెలియడంతో పాటు రుణపడి ఉంటానని అన్నారు.

## శర వేగంగా పునాదిగాని కాల్వ పనులు

3 లో

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

వివరాలు3లో..



## డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..

**– వెంకట్రామపురం గ్రామస్తులకు డంపింగ్ యార్డ్ నుండి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చేస్తాం**

**– స్థలం ఖరారైన తర్వాత డంపింగ్ యార్డ్‌ను పూర్తిగా ఎత్తివేస్తాంఃఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**అనంతగిరి, జనవరి 21, మనం న్యూస్ః** అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామస్తులకు డంపింగ్ యార్డ్‌తో ఉత్పన్నమయే సమస్యలను పరిష్కరిస్తామని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం వెంకట్రామ మపురంలోని డంపింగ్ యార్డ్‌ను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌తో కలిసి పరిశీలించారు.ప్రస్తుతం డంపిగ్ యార్డ్‌లో వెలువడే దుర్వాసనను ఇతర అపరిశుభ్రతను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు.ప్రజల ఆరోగ్యరక్షణ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.డంపింగ్ యార్డ్‌కు సరైన స్థలం దోరకగానే వెంకట్రామపురం నుండి డంపింగ్ యార్డ్‌ని పూర్తిగా ఎత్తివేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.రోడ్డు సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.అన్ని పనులను అత్యంత త్వరలో ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామి ఇచ్చారు.రేపటి నుండి సమస్యకు పరిష్కారానికి మార్గాన్ని చూపుతామని అన్నారు.స్థలం దోరికే వరకు ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ప్రజలకు హాని కలగకుండా సరైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, ఎట్టణ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో-

# వాహనానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అంతే ముఖ్యం




**యాదగిరిగుట్ట, జనవరి 21(మనం న్యూస్) :** యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో అదనపు ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఎస్సైలు మహేష్, శ్రీనివాస్, శివకుమార్, ఇతర ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ఓల్డ్ గుట్ట చౌరస్తాలో నెంబర్ ప్లేట్ లేని అలాగే అక్రమమైన నెంబర్ ప్లేట్ కలిగిన, నెంబర్లు చెరిపివేసిన వాహనాలను జప్తు చేయడం జరిగింది. వారందరికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కమీషనర్ డీఎస్ చౌహాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అలాగే రాచకొండ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్ మార్గ నిర్ధేశంతో భువనగిరి ట్రాఫిక్ ఏసిపి సైదులు పర్యవేక్షణలో ప్రతిదినము నెంబర్ ప్లేట్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై చలానా విధించి పాత చలాన్లను కలిపి కట్టించడమే కాక తగిన నెంబర్ ప్లేట్ వేయించిన తరువాతనే వాహనాలను రిలీజ్ చేయడం జరుగుతుందని సిఐ శివశంకర్ తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చు, అలాగే తమ వాహనాలపై చలాన్లు పడకుండా చూసుకోవచ్చు అన్నారు. ప్రతి వాహనదారుడు తమ డాక్యుమెంట్లను కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మొబైల్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. అతివేగంగా నడపకుండా ఉండాలని, ట్రాఫిక్ నియమాలకు అనుగుణంగా వాహనాన్ని నడిపినట్లయితే అందరికి సురక్షితంగా ఉంటుందని అన్నారు.



# విద్యుత్ ఘాతంతో పత్తి దగ్ధం



**నాగారం, జనవరి21(మనం న్యూస్)ః** విద్యుత్‌ఘాతంతో పత్తి దగ్ధమైన సంఘటన శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు ఉంగురాల బుచ్చమ్మ తెల్పిన వివరాల మేరకు ఉదయం లేచి తన ఇంట్లో పనులలో నిమగ్నమై ఉండగా కరెంటు స్వీచ్ బోర్డు నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న 15క్వింటాల పత్తిలో నిప్పురవ్వలు పడి దట్టమైన పొగలు రావడంతో వచ్చి చూసే వరకు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట అంతా బుగ్గిపాలు అయిందని తెలిపారు. తన కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి మంటలు చల్లార్చారని అప్పటికే కొంత మేరకు పత్తి కాలిపోయిందని దాని విలువ సుమారుగా రూ. 50వేల వరకు ఉంటుందని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి తనకు ఆర్ధిక సాయం అందేలా చేయాలని వేడుకున్నారు.

# శర వేగంగా పునాదిగాని కాల్వ పనులు

**ఆత్మకూర్(ఎం), జనవరి 21(మనం న్యూస్) :** ఆత్మకూర్(ఎం) సర్వేపల్లి గ్రామం నుండి పుల్లయ్యగూడెం గ్రామం వరకు పునాదిగాని పనులు ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి శరవేగంగా జరిపిస్తున్నారు. ఆత్మకూర్ మండల గ్రామాల రైతుల కోసం పునాదిగాని కాలువ ద్వారా నీళ్లు వచ్చి పంట పొలాలు పచ్చగా ఉండాలని పనులు చేస్తున్నందుకు మండల రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కాల్వ ద్వారా గొలుసుకట్టు చెరువులు, కుంటలు, పునాదిగాని కాలువను అనుసంధానం చేస్తున్నందుకు రైతులకు పంట పొలాలకు మంచినీళ్లు త్వరలో వస్తున్నందుకు భవిష్యత్తులో రైతుల కళ్లలో ఆనందంతో పాటు పంటలు బాగా పండి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో కోరె బిక్షపతి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ లగ్గాని రమేష్‌గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మేడి వెంకన్న, కోరె వెంకన్న, మాదస్వామి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి రాత్రే గ్రంధం

**చింతపల్లి జనవరి 21(మనం న్యూస్):** చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామ శివారుల్లోని గట్టుపీర్ల దర్గా8వ వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి నిర్వహకులు గ్రంధం నిర్వహిస్తారు. ఈ మేరకు నిర్వహకులు దర్గా వద్ద అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. దర్గాను విద్యుత్తు కాంతులతో అలంకరించి సుందరమనోహారంగా తీర్చిదిద్దారు. 22న దర్గా వద్దకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. పోలేపల్లిరాంనగర్‌గ్రామానికి చెందిన పడకంటి జంగయ్య గౌడ్, గొడకొండ్ల గ్రామానికి చెందిన ముజవర్ నిరంజన్ ఆధ్వర్యంలో 10సంవత్సరాలుగా అత్యంత వైభవంగా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దర్గాను మొస్తాబు చేశారు.



# రేవంత్‌రెడ్డిని కలిసిన ఎడవల్లి కృష్ణ

### – హత్ సే హత్ జోడీయాత్ర విజయవంతం చేయాలని రేవంత్ రెడ్డి సూచన

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 21 (మనం ప్రతినిధి) :** టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణతో పాటు కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కొత్తగూడెంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాలు కోసం ఏడవల్లి కృష్ణ రేవంత్ రెడ్డి తో చర్చించారు అనంతరం రేవంత్ రెడ్డి ఎడవల్లితో హత్ సే హత్ జోడీ యాత్ర ఫిబ్రవరి 6 వ తేదీ భద్రాచలం లో ప్రారంభిస్తున్న సందర్భంగా, యాత్ర ప్రారంభం నుండి భారీ జనసమీకరణతో యాత్రలో పాల్గొనాలని సూచించారు. ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, యాత్ర విజయవంతం చేయాలని, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ యాత్ర సాగిద్దామని రేవంత్ రెడ్డి ఎడవల్లికి



తెలిపారు, ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, యాత్ర లో భారీ జన సమికరణతో పాల్గొంటానని, యాత్ర ను విజయవంతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో:సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, మాజీ యస్సీ సెల్ అధ్యక్షులు గిన్నరపు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడిగా బాణావత్ వెంకటరమణ నాయక్



**మధిర, జనవరి 21 (మనం న్యూస్):** శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేర మధిర పట్టణ బంజారా కాలనీకి చెందిన బాణావత్ వెంకటరమణా నాయక్ ని మధిర మండల ఎస్టి సెల్ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాణావత్ వెంకట్ రమణ నాయక్ ను మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. భట్టి విక్రమార్క అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తున్న రమణ నాయక్ కి ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా పదవి రావడం తో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణావత్ వెంకట రమణా నాయక్ మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావటమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని తనకు ఈ పదవి కేటాయించిన మల్లు భట్టి విక్రమార్క , సూరంశెట్టి కిషోర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, సొసైటీ డైరెక్టర్ పత్తిపరపు సంగయ్య, మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే జాబ్ మేళా...

**మణుగూరు, జనవరి 21 (మనం న్యూస్):** మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హైద్రాబాద్ చెందిన కలర్ స్కై టెక్నాలజీ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్లేస్మెంట్ ట్రైనింగ్ అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను నిర్వాహకులతో కలిసి వారి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ .నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు, ఈనెల 29వ తేదీ నాడు మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు, పినపాక నియోజకవర్గం లో అనేకమంది నిరుద్యోగులు ఉన్నారని ఉద్యో ఉపాధి అవకాశాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఆ ఇబ్బందులను దూరం చేసుకునేందుకు ప్రైవేట్ కంపెనీలతో మాట్లాడి నిరుద్యోగుల చెంతక్ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**నాగార్జునసాగర్, జనవరి 21(మనం న్యూస్) :** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా నందికొండ మున్సిపాలిటీలో సెయింట్ జోసెఫ్ హైస్కూలులో కంటివెలుగు శిబిరాన్ని సందర్శించి కంటి వెలుగు పరీక్షల గురించి తెలుసుకుని సూచనలు చేశారు.



అనంతరం మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి మంచి స్పందన ఉందని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలని తెలిపారు. కంటి అద్దాల విషయంలో దూరదృష్టి, దగ్గర దృష్టి రెండు కలిపి ఉన్న కళ్లద్దాలను ఆర్డర్‌పై తెప్పిస్తున్నామని తెలిపారు.

## హెల్మెట్ లేదని ఫోటోలు కొట్టి జరిమానాలు వేయవద్దు

**భువనగిరి, జనవరి 21(మనం న్యూస్) :** భువనగిరి పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారికి హెల్మెట్ లేదని ఫోటోలు కొట్టి ఫైన్ వేయవద్దని దానివల్ల భయానికి వాహనదారులు నెంబర్ ప్లేట్ తొగిస్తున్నారని, అదే అదనుగా నెంబర్‌ప్లేట్ లేదని వాహనదారుల



నుంచి ట్రాఫిక్ పోలీసులు చాలన్‌లు రాస్తున్నారని అందుకు నిరసనగా యువజన కాంగ్రెస్ ముచ్చల మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, ట్రాఫిక్ అధికారులను నిలదీయడం జరిగింది.

## అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

**చింతపల్లి జనవరి 21(మనం న్యూస్):** చింతపల్లి మండలం హోప ంంతాలపల్లి, జర్పులతండాలోని 1-2 అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్



సుగుణ పాల్గొని మట్లాడుతూ....కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించలన్నారు. చిన్నారులకు క్రమశిక్షణతో విద్యనేర్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జర్పులతండా గ్రామ సర్పంచి నిర్మల, ప్రధానోపాధ్యాయులు సైదులు, టీచర్‌సరిత, పద్మావతి, జయమ్మ, పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి: సర్పంచ్ కవిత శేఖర్ గౌడ్

**చింతపల్లి జనవరి 21(మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం పాత మాల్ మార్కెట్‌యార్డులోని శ్రీపబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో గ్రామ సర్పంచి పడకంటీ కవీత శేఖర్ గౌడ్ పాల్గొని శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు కమిటీ సభ్యులు ప్రతి అమావాస్య సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికను పెంపొదించుకోని ఇలాంటి దైవరాధన కార్యక్రమాల్లో భాగస్వామ్యులైనప్పుడే తగిన ప్రశాంతత లభిస్తోందన్నారు. అన్నదాన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హన్‌మాన్ భక్తులు పాల్గొన్నారు.

## నేడు గొడుకొండ్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

**చింతపల్లి జనవరి 21(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ లోరూ.20 లక్షలతో మంజూరైన సీసీ రహదారుల నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌హాజరువుతున్నట్లు బీఆర్ఎస్ గొడుకొండ్ల గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

